చిన్నంపేటలో సీపీఐ శత వార్షికోత్సవ సభ



విశాలాంధ్ర - చాట్రాయి : ఐక్యమత్యంగా పోరాటాలు చేయడం ద్వారానే హక్కులను కాపాడుకుందాం. ఆదివారం చాట్రాయి మం డలం చిన్నంపేట గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము ఆనందం ఆధ్వర్యంలో సీపీఐ శత వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ 100 ఏళ్ళ చరిత్రను గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకం వామపక్షాల పోరాట ఫలితంగానే వచ్చిందన్నారు. నేడుకేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరుని మార్చి వేసిందని పని దినాలు పెంచి కూలి తగ్గించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులను తగ్గించిందన్నారు. రాష్ట్రంపై అదనపు భారం పడుతుందన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ఇవి శ్రీనివాసరావు, టైలర్లు ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

శ్రీ పార్వతీ సమేత ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో నిర్మలా సీతారామన్

విశాలాంధ్ర - పోదూరు : పోదూరు మండలం కవిటం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పార్వతీ సమేత ఉమా మహేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాత శివాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని, వేద పండితుల ఆశీర్వచనాలను అందుకున్నారు. ఈ కార్యక్ర మంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగ రాణి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ త్రినాధరావు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి హరి సూర్యప్రకాష్, కూటమి నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.

కొల్లేరుకు అతిథులొచ్చారు...!

విశాలాంధ్ర - ఏలూరు : శీతాకాలపు విడిది పక్షుల కిలకిల రావాలతో కొల్లేరు సరస్సు కళకళలాడుతోంది. ఎన్నో రకాల విదేశీ వలస పక్షులతో కొల్లేరు సరస్సు వీనుల విందు చేస్తోంది. ఆవాసం కోసం వేల కిలోమీటర్ల నుంచి ఎగురుకుంటూ వచ్చి సంతానోత్పత్తి అనంతరం మార్చి నెలలో తిరిగి వలస పక్షులు తమ సొంత ప్రాంతాలకు వెళతాయి. ఏటా నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు కొల్లేరు పక్షుల వీక్షణకు అనువైన కాలం. సైబీరియా, ఆస్ట్రేలియా, శ్రీలంక, రష్యా, నైజీరియా లాంటి దేశాల నుంచి ఈ ఏట వలస పక్షులు ఇక్కడికి వస్తాయి. అలాగే భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా స్వదేశీ పక్షులు ఇక్కడికి వలస వస్తాయి. పెలికాన్, చిన్న నీటి కాకి, తెడ్డు మూతి బాతు, నల్ల రెక్కల ఉల్లంకి, చిట్టి పాపల పెద్ద ఉల్లంకి, గుడ్డి కొంగ , చుక్క మూతి బాతు, ఈల వేసే పెద్ద చిలువ, జముడు తోక జకాన, వల్లతల కంకణం తదితర వలస పక్షులు కొల్లేరు సరస్సుకు వచ్చే ప్రముఖమైనవి అని అటవీ శాఖ సిబ్బంది చెబుతున్నారు. వీటిని వీక్షించేందుకు ప్రకృతి ప్రేమికులు పెద్ద సంఖ్యలో కొల్లేరు సరస్సుకు తరలి వస్తున్నారు. ఏలూరు మండలం మాధవపురం, కైకలూరు మండలం ఆటపాక లలో గల పక్షుల కేంద్రంలో పక్షులు సేద తీరేందుకు ఎత్తైన స్టాండ్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న వాటికి తోడుగా ఐసిఐసిఐ బ్యాంక్ సహకారంతో మాధవపురం పక్షుల ఆవాస కేంద్రంలో 50, ఆటపాక లో 50 చొప్పున పక్షులు స్టాండ్లను అదనంగా అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు డిఆర్ఓ సోమరాజు తెలిపారు.

సంఘటితంగా ముందుకు సాగాలి : ఎమ్మెల్యే మద్దిపాటి

విశాలాంధ్ర- ద్వారకాతిరుమల : ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాల వారు సంఘటతంగా ముందుకు సాగాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్ది పాటి వెంకటరాజు సూచించారు. ఆదివారం ద్వారకా తిరుమల మండలం తిమ్మా పురంలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముస్లిం నూరు భాష, దూదేకుల సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ వెనుకబడిన కులాల వారు కడుపు కాల్చుకుని అయినా సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. నియోజక వర్గంలో ముస్లిం దూదేకుల నూర్ భాషా కులస్తులకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని సమస్యల పరి ష్కారానికి తాను ఎప్పుడూ సిద్ధమేనని ఎమ్మెల్యే వెంకట్రాజు పేర్కొన్నారు. ఏలూరు జిల్లా అధ్యక్షులుగా షేక్ ఇబ్రహీం, కార్యదర్శిగా షేక్ బాబు కాలిశా, కోశాధికారిగా మహమ్మద్ మౌలా, జిల్లా యూత్ అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా షేక్ సతార్ బి, ప్రధాన కార్య దర్శిగా షేక్ నాగూర్ బీబీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యేతో పాటు పలువురు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ముస్లిం నూరు భాష దూదేకుల సంఘ చైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయటంతో పాటు 100 కోట్ల రూపాయలు కార్పొరేషన్‌కు ప్రకటించిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం నూర్ భాషా కులస్తులకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ చైర్మన్ యద్ద నపూడి బ్రహ్మ రాజు, టీడీపీ మండల అధ్యక్షులు, లంక సత్యనారా యణ, జడ్పిటిసి సభ్యులు చిగురుపల్లి శామ్యూల్, మాజీ జడ్పిటిసి మొగతడకల లక్ష్మీ రమణి శ్రీనివాస రావు, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య, సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాస రావు, మాజీ జడ్పిటిసి దేవరపల్లి వీరాస్వామి చౌదరి, గోపాలపురం నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, టీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, దూదేక సంఘం నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా డిఎన్నార్ వాకర్స్ అసోసియేషన్

విశాలాంధ్ర - భీమవరం: డిఎన్నార్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా కారుమూరి సత్యనారాయణ మూర్తి, కార్యదర్శిగా లింగం నాగేశ్వర రావు, గౌరవాధ్యక్షులుగా ఆర్.రామకృష్ణంరాజు, ఉపాధ్యక్షులుగా ఆర్.లక్ష్మి పతిరాజు, అడపా బాబ్జీ, సహాయ కార్యదర్శులుగా ఎస్ఎస్ఎన్ రాజు, పి.నరసింహరాజు, కోశాధికారిగా ఎస్.త్యాగరాజు, పి. ర్. ఓ.భట్టిప్రోలు శ్రీనివాసరావు, జాలీ వాకర్ జి అప్పలరాజు, సభ్యులుగా బొక్కా శ్రీనివాసరావు, భీమాల కొండ, సోము శేషు, పున్నాని కన్నయ్య, బొండా హనుమంతరావు, ఎల్లా మధు, ఎ.శ్రీనివాస్, ఎం.వి.రామారావు, బీ.వీ.రత్నం, పూసరపు ఉదయ్, కట్రెడ్డి రామచంద్ర రావు, ఆర్.వెంకట్రావ్ లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను వాకర్స్ సభ్యులు అభినందించారు. ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు కారుమూరి సత్యనారాయణ మూర్తి, నాగేశ్వరరావు అన్నారు. కె.ఆర్.కె.రాజు, వబిలిశెట్టి వెంకటేశ్వరరావులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. కటికల పల్లారావు పి.సీతరామ రామరాజు, బొండా రాంబాబు,కొత్త శ్రీనివాస్, కోట్ల నాని పాల్గొన్నారు.

జడ్పీ విద్యార్థినులకు నగదు పురస్కారాలు



విశాలాంధ్ర - భీమవరం : ఇటీవల భీమవరంలో జరిగిన బాలోత్సవంలో భువన విజయం నాటికను ప్రదర్శించిన గూట్లపాడు జడ్పీ విద్యార్థినులను ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఘనంగా అభినందించి వెయ్యి రూపాయలు చొప్పున నగదు బహుమతిని అందచేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.సత్యవాణి, కె.భాస్కర్ వర్మ, గోపాల రాజు, కోటేశ్వరరావు, సత్య కృష్ణ, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

విశాలాంధ్ర - కొయ్యల గూడెం : ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని పోల వరం నియోజవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మండలంలో కుంతలగూడెం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో 32 లక్షల రూపాయల వ్యయంతో నూత నంగా నిర్మిస్తున్న పంచాయతీ కార్యాలయానికి ఆయన ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాలు , మారుమూల గ్రామాలు అభివృద్ధి చేయడం జరుగు తుందని, బాలరాజు తెలిపారు. కుంతలగూడెం గ్రామంలో సెల్ఫోన్ టవర్ ఏర్పాటు చేయాలని శాసనసభ్యులను కోరారు. కుంతల గూడెం గ్రామానికి విద్యుత్ అంతరాయం ఎక్కువగా ఉంటుందని విద్యుత్ సమస్యకు పరిష్కార మార్గం చూపాలని తెలిపారు. శాసనసభ్యులు స్పందిస్తూ సెల్ఫోన్ టవర్ ఏర్పాటు చేస్తామని, విద్యుత్ సమస్య రాకుండా ప్రత్యేకంగా లైన్మెన్ ఏర్పాటు చేయాలని ఎలక్ట్రికల్ డి ఈ కి ఆదేశాలు జారీ చేశారు. 80 లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పులి నాగరత్నం ఆధ్వర్యంలో ఆమె కుమారుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సూర్య ప్రకాష్ రావు కేరళ డప్పులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఘంట పద్మ, ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, టిడిపి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి, పారేపల్లి రామారావు, జనసేన మండల అధ్యక్షుడు తోట రవి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

అతిరుద్ర మహాయజ్ఞంలో పాల్గొన్న భీమరాజు

విశాలాంధ్ర - నిడమర్రు: మండలంలోని మందలపర్రు గ్రామంలో వెంచేసియున్న శ్రీ ఉమా పార్వతి సమేత నీలకంటేశ్వర స్వామి దివ్యా పంచాయతన క్షేత్ర ప్రాంగణం లో జరుగుతున్న శ్రీ అతిరుద్ర మహాయజ్ఞం కార్యక్రమంలో ఆదివారం పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదలు స్వీకరించిన ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు సోద రుడు పత్సమట్ల భీమరాజు ఈ కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఆత్మీయులుగా త్యాగరాయా సురేష్, యండపల్లి పాండురంగారావు, మహిళలు, పురజనులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన విద్య వైద్య సేవలు

విశాలాంధ్ర - పెదవేగి : కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అని పేదలకు మెరుగైన విద్యా వైద్య సేవలను అందిస్తూ అన్ని విధాల అండగా నిలుస్తుందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం దుగ్గిరాలలోని తన క్యాంపు కార్యాలయంలో పలు అనారోగ్య కారణాలతో బాధపడుతున్న 50 మందికి రూ.49 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని,గ్రామీణ స్థాయిలో సైతం వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో ఎన్టీఆర్ వైద్య సేవకు అవకాశం లేక,ఇతర ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందిన వారికి కూడా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తూ వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూతనందిస్తూ కష్ట కాలంలో సైతం కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తగా కనకాద్రిపురం పంచాయతీ
కుంతలగూడెం నుంచి విడదీస్తాం
గ్రామస్తుల కోరిక మేరకు పోలవరం ఎమ్మెల్యే హామీ



విశాలాంధ్ర - కొయ్యల గూడెం : కనకాద్రిపురం గ్రామాన్ని కుంతలగూడెం పంచాయతీ నుంచి విడదీస్తామని పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు హామీ ఇచ్చారు. పంచాయితీ భవనం నిర్మాణానికి శంఖుస్థాపన చేయటానికి కుంతలగూడెం గ్రామం వెళ్లుతున్న శాసనసభ్యునికి వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా గ్రామంలోని కనకాద్రి పురం ప్రధాన సెంటర్లో గ్రామస్తులతో ఎమ్మెల్యే మాట్లాడారు. 2020 నుంచి కనకాద్రిపురంలో ఉన్న పంచాయితీ భవనం కుంతలగూడెం గ్రామం తరలించటం అన్యాయమని గ్రామస్తులు తమ వినతి పత్రంలో కోరారు. పెద్ద మనుష్యుల ఒప్పదం, పంచాయితీ తీర్మానం కాదని కార్యాలయం నిర్మించాలనుకోవటం తగదని కోరారు. కుంతలగూడెంలో పంచేయాయితీ భవనం నిర్మిస్తే తమ గ్రామాన్ని ఆ పంచాయితీ నుంచి విడదీయలని కోరారు. ఇప్పటికే గంగన్నగూడెంలో ఉన్న గ్రామ సంచివాలయంకు 8 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయలేక పోతున్నామని మొర్ర పెట్టుకున్నారు. ఇప్పుడు పంచాయితీ కార్యాలయం నిర్మించే కుంతలగూడెం గ్రామం ఆరు కిలో మీటర్ల దూరం కానుడటంతో తమ గ్రామాన్ని యర్రంపేట లేదా పొంగుటూరు పంచాయితీలో కలపాలని గ్రామస్తులు లిఖిత పూర్వకంగా కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే రెండు పంచాయితీల్లో ఏది దగ్గరవుతుందని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పొంగుటూరు ఒక కిలో మీటర్ దూరంలో ఉందని చెప్ప టంతో ఎంపీడీఓ తో చెప్పి విడదీస్తామనీ హామీ ఇచ్చారు. కనకాద్రిపురం గ్రామంలో పార్లమెంట్ సభ్యులు నిధులతో కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని తెలిపారు. మంచినీటి సమస్య పరిష్కారానికి అభివృద్ధి గ్రాంట్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిషత్ చైర్మన్ పద్మ, టీడీపీ మండల అధ్యక్షులు రామా ఉన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించడానికి ఎల్ యస్ యం సంస్థ ముందు ఉంటుందని సంస్థ అధ్యక్షుడు దేవ సహాయం పేర్కొన్నారు. కొయ్యలగూడెం పట్ట ణంలో ఎల్ఎస్ఎం సంస్థ వారి సహాయ సహకారాలతో 400 మంది వృద్ధులకు, వితంతువులకు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంస్థ ద్వారా పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేయడం . ఈ కార్యక్రమంలో ఎం ప్రేమ కుమారి, ముప్పిడి చిన్న బాబు, పులపల్లి రవి కుమార్, ఊసల రాజేష్, నరేంద్ర, బొబ్బర చిట్టి బాబు, లైటింగ్ వాసు , గున్నెపల్లి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్‌పర్సన్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీని మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చింతల వెంకటరమణ, ఆమె భర్త వెంకటేశ్వర రావు ఘనంగా సన్మానించారు. మండలంలో కుంతల గూడెం పంచాయతీ కార్యాలయం శంకుస్థాపనకు వచ్చిన చైర్మన్ కొయ్యాలగూడెంలో వెంకటరమణ గృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమెతో వారు మాట్లాడుతూ కొయ్యలగూడెం మండలంలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉన్నదని , డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందిస్తూ తప్పనిసరిగా మండల అభివృద్ధికి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

నేడు ఏలూరు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో నేడు సోమవారం ఉదయం గం.10 నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 30వ తేదీ ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఏర్పాట్ల పరిశీలన నిమిత్తం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సోమవారం ద్వారకా తిరుమల వెళ్లనున్న దృష్ట్యా పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరు కాలేరని, జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, వివిధ శాఖల ప్రధాన అధికారులు పిజిఆర్ఎస్ కు హాజరవుతారన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను సోమవారం మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించిందన్నారు. ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల, డివిజనల్,లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చన్నారు. ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు,ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు.ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని పేర్కొన్నారు.

కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంకా

విశాలాంధ్ర - తణుకు : శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ తన పుట్టినరోజు సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడలోని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మెరుగైన సమాజ నిర్మాణానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కృషి

విశాలాంధ్ర - మండపల్లి : మెరుగైన సమాజం కోసం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నిరంతరం సేవాభావంతో ముందుకు సాగుతోందని కెరీర్ గైడెన్స్ చైర్మన్ సూధాబత్తుల విజయ్ కుమార్ అన్నారు.అయ్యవారి రుద్రవరం గ్రామ పంచాయతీ పరిధిలో మానవతా మండల చైర్మన్ గుడివాడ గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, మానవతా సంస్థ ద్వారా ఇప్పటివరకు వేలాది మంది పేదలకు ఆర్థిక సహాయం, నెలవారీ నిత్యావసర సరుకుల పంపిణీతో పాటు మార్చురీ ఫ్రీజర్ బాక్సులను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.అయ్యవారి రుద్రవరం గ్రామానికి చెందిన పరసా గోపాలకృష్ణ, రత్నాకరావు కుటుంబ సభ్యులు, తమ తండ్రి పరసా రామయ్య జ్ఞాపకార్థంగా రూ.72,000 విలువైన మార్చురీ ఫ్రీజర్ బాక్స్‌ను మానవతా సేవా సంస్థకు అందజేశారు.అనంతరం గ్రామానికి చెందిన చిన్నం సీతమ్మకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.సేవా దృక్పథంతో ముందుకొచ్చిన పరసా గోపాలకృష్ణ కుటుంబ సభ్యులను గ్రామస్తుల ఆధ్వర్యంలో దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మానవతా డైరెక్టర్ బొల్లంపల్లి కృష్ణారావు, కార్యదర్శి వీరవల్లి శివయ్య, కోశాధికారి పరిసే కిన్నె బాబు, కార్యవర్గ సభ్యులు గంజాల శ్రీనివాసరావు, మానవతా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

10 కిలోల గంజాయి పట్టివేత



విశాలాంధ్ర - జీలుగుమిల్లి : మోటార్ సైకిల్ పై గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు చేస్తుండగా మోటార్ సైకిల్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ను పోలీసులు గమనించి, పారిపోవడానికి ప్రయత్నించారని తెలిపారు. అనుమానం కలిగి వారిని ఆపి మధ్యవర్తుల సమక్షంలో తనిఖీ చేయగా 10 కేజీల 150 గ్రాములు గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఒరిస్సా బోర్డర్ నుండి తెలంగాణ రాష్ట్రం కామారెడ్డికి అక్రమంగా రవాణా చేస్తున్న ట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజ్పుత్ కమల్ సింగ్, ఆకుల వంశీకృష్ణ లను పట్టుకొని మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి నట్లు డిఎస్పి తెలిపారు .ఈ కార్యక్రమంలో జిలుగుమిల్లి సీఐ బి వెంకటేశ్వరరావు, ఎస్సై వి క్రాంతికుమార్ సిబ్బంది ఉన్నారు.

కోడి పందేలను నిలువరించాలి



విశాలాంధ్ర - భీమవరం : వచ్చే సంక్రాంతి పురస్కరించుకొని భీమవరం మండలం యనమదుర్రు గ్రామ పంచాయితీ పరిధిలో భీమవరం-లోసరి రోడ్డులో సోలార్ విద్యుత్ కేంద్రం సమీపంలో ఆర్.ఎస్. నెం. 114, 127, 113, 114 గల సర్వే నెంబర్లలో పెద్ద ఎత్తున కోడి పందాలు నిర్వహించడానికి జరుగుతున్న ఏర్పాట్లను నిలువరించాలని గొల్లవానితిప్ప మాజీ సర్పంచ్ బోకూరి విజయరామరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆర్డీఓ, డిస్పీలకు పిర్యాదు చేసిన కాపీలను మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంప గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మా ప్రాంతంలో కోడి పందాలు, జూద క్రీడలు నిర్వహించడానికి సర్వే నెంబర్లతో ట్రాక్టర్లతో భూమిని చదును చేస్తున్నారని ఆరోపించారు. సదరు సర్వే నెంబర్ల భూమి హక్కుదారులపై జూద క్రీడలు బైండోవర్ చేయాలని ఆయన కోరారు. గుండాట, కోతాట జూదక్రీడలు నిర్వహించుకోవడానికి గుడివాడకు చెందిన వారితో సుమారు ఒక కోటి రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు, క్యాసినో ఆట ఆడుటకు సుమారు 25 లక్షల రూపాయలకు బేరం కుదిరినట్లు తెలిసిందని కోడి పందాలు నిర్వహణకు కోట్ల రూపాయల్లో చేతులు మార్చుకోవడానికి ఏర్పాట్లు చేసుకున్నట్లు ప్రజలు కోడైకూస్తున్నారని వెంటనే ఆ భూములను పోలీసులు ఆధీనంలో ఉంచుకోవాలని ఆయన కోరారు.

జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లో క్రిసాలిస్ పాఠశాలకు అవార్డు

విశాలాంధ్ర - లింగపాలెం : హైదరాబాదులోని టీహబ్‌లో నిర్వహిం చిన జాతీయస్థాయి రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు సదస్సులో ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా, లింగపాలెం మం డలం ధర్మాజీగూడెంకు చెందిన క్రిశాలిస్ అంతర్జాతీయ పాఠశాల ఫ్యూచర్ రెడీ స్కూల్ అవార్డు సాధించింది. ఆదివారం జరిగిన ఈవర్క్‌షాప్‌లో జాతిస్థాయిలోని పలు రాష్ట్రాలకు చెందిన పాఠశాలలు పాల్గొన్నాయి. ఈవర్క్ షాప్‌లో ధర్మాజీగూడెంకు చెందిన క్రిసాలిస్ ఇంటర్నేషనల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కృత్రిమ మేధస్సు వినియోగించి రెడ్ జోన్ వాచ్ ప్రాజెక్టు ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అనే అంశంపై చేసిన ప్రాజెక్టుకు అవార్డు వచ్చింది.ఈ ప్రాజెక్టులో క్రిసాలిస్ పాఠశాల విద్యార్థులు, డైరెక్టర్లు తాడేపల్లి రాజా క్రాంతి కుమార్,బట్టు విజయ్ పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే వర్క్ షాప్ కు క్రిసాలిస్ పాఠశాలను ఎంపిక చేశారు.

వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన వారికి సత్కారాలు

విశాలాంధ్ర - గణపవరం : రుద్రరాజు ఫౌండేషన్ వారి మహోన్నతమైన సేవలు రేపటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని సభకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సర్వోదయ మండలి ప్రధాన శాఖ కార్యదర్శి ఇందుకూరి ప్రసాద్ రాజు అన్నారు. ఈనాటి ఈ కార్యక్రమంలో నలుగురు గోదావరి మాత పురస్కారాన్ని అవార్డుని పొందారు. పద్య కవిత రంగం నుంచి డివిడి సత్యనారాయణ, సంగీత రంగం నుంచి జి అన్నపూర్ణ, చిత్రకళా రంగం నుంచి బత్తుల రాజు, సినీ నాటక రంగ దర్శకులు చిలువూరి రామకృష్ణంరాజు, ఈ గోదావరి మాత 28వ వార్షికోత్సవ పురస్కారాలను అందుకున్నారు. ఈ ఉత్సవాలు అన్నీ కూడా ప్రముఖ రైస్ మిల్లర్ గా పేరుపొందిన ఆర్ఎస్ రాజు చంద్రావతి దంపతులు యొక్క 96వ జయంతిలో భాగంగా ఏర్పాటు చేయడమైనది. పురస్కార గ్రహీతలకు నగదు, విశేషమైన పుస్తకాలు, మెమెంటోలు, దుస్సాలువ, గోదావరి మాత మెడల్, మిఠాయి ఇచ్చి, పూలమాలలతో సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో రుద్దరాజు ఫౌండేషన్ చైర్మన్ రుద్రరాజు వేంకట సూర్యనారాయణ రాజు (ఆర్ వి ఎస్ రాజు) ట్రెజరర్ రుద్దరాజు అన్నపూర్ణమ్మ, ఎస్ కే పి వి సంఘం వి రామారావు, ఎస్ రాంపండు, ఆత్మీయులుగా త్యాగరాయా సురేష్, యండపల్లి పాండురంగారావు, మహిళలు పురజనులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి : తహశీల్దార్

విశాలాంధ్ర - నల్లజర్ల : గ్రామాల్లో ఉన్న భూ సమస్యలను రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరిం చుకోవాలని నల్లజర్ల మండల తహశీల్దార్ కృష్ణారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూ పరిపాలన ప్రధాన కమిషనర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూ పరిపాలన ప్రధాన కమిషనర్, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు నల్లజర్ల మండలం తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నమని మండలంలోని రైతులు, ప్రజలు భూ సమస్యలు ఉన్నవారు వాటి పరిష్కారం కోసం ఈ క్లినిక్ ద్వారా దరఖాస్తు పెట్టుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని నల్లజర్ల మండలం తహశీల్దార్ కృష్ణారావు పేర్కొన్నారు.

విశాలాంధ్ర
తూర్పుగోదావరి జిల్లా

డ్వాక్రా మహిళలు కోళ్ల పెంపకం యూనిట్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - నిడమర్రు: డ్వాక్రా గ్రూపులు కోళ్ల పెంపకం యూనిట్లు ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేక అధికారి భూషణం అన్నారు. నిడమర్రు మండల సమాఖ్య భవనంలో వివోఏల రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సమావే శానికి ఏపిఎం రత్నకుమార్ బాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. మండల స్పెషల్ ఆఫీసర్ భూషణం మాట్లాడుతూ హాజరై ప్రతి సబ్జెక్టులో వివోఏ వారి పని తీరును సమీక్ష చేశారు. అన్ని సబ్జెక్టులలో పని తీరు బాగున్నప్పటికి హ్యూమన్ డెవోలప్మెంట్ లో కొంచెం వెనుక బడినట్లు గుర్తించారు. ఇందులో భాగంగా

పెరటి కోళ్ల పెంపకం లో ప్రతి వివోఏ కనీసం మూడు యూనిట్స్ టార్గెట్ పెట్టుకోవాలని చెప్పారు. ఈ సమా వేశంలో సీసీలు గౌరిశంకర్, ఝాన్సీ, లక్ష్మి నరసమ్మ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు డాక్టర్ గోరంట్ల రవిరాం పరామర్శ

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం దోసా లమ్మ కాలనీలో ఈరోజు జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను రాజ మహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశాను సారం టీడీపీ ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ పరామర్శించి, పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. స్థానిక కూటమి నాయకులు 25000 రూపాయలు సాయం అందించారు. అనంతరం కడియపులంక (బుర్రిలంక) గ్రామంలో ఇటీవల మరణించిన ఆదర్శ దంపతులు పాతంశెట్టి రామా రావు, వెంకటలక్ష్మి దంపతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. దంపతుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వెలుగుబంటి నాని, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, పంతం గణపతి, మార్గాన్ని ఏడుకొండలు, పాతంశెట్టి రాంజీ, కంతంశెట్టి సుబ్రహ్మణ్యం, గట్టి సుబ్బారావు, దుర్గారావు, కోమలి రామకృష్ణ నూనె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పేకాట శిబిరాలపై ఆకస్మిక దాడులు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో కూనవరం, మిర్తిపాడు గ్రామ పంచాయతీల పరిధిలో ట్రైనీ ఎస్ఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో పేకాట శిబిరాలు పై దాడులు నిర్వహించారు. పోలీసులకు అందని సమాచారం మేరకు ఆదివారం కూనవరం లో నలుగురు దగ్గర రూ. 2600, మిర్తిపాడు ఆరుగురు దగ్గర రూ. 9,900 స్వాధీనం చేసుకున్నారు. మొత్తం పది మంది పై కేసు నమోదు చేశారు. ఏ గ్రామంలో అయినా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిసే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ పోలీసులు కోరారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర - కడియం : మండలంలోని కడియపులంక శివారు, దోసాలమ్మ కాలనీలో ఆది వారం తెల్లవారు జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం కాగా భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. దోసలమ్మ కాలనీకి చెందిన ఎల్లంశెట్టి సముద్రుడు, లక్ష్మి దంప తులకు చెందిన తాటాకు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా చెలరేగిన మంటలు ఒక్కసారిగా ఇంటిని చుట్టుముట్టడంతో ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, దుస్తులు, వంట సామాగ్రితో పాటు బీరువాలో ఉంచిన నాలుగు లక్షల యాభై వేల రూపాయల నగదు మంటల్లో కాలి బూడిదైనట్లు తెలిపారు. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలు పక్క గృహాలకు వ్యాపించకుండా మంటలను అదుపు చేశారు. సర్వం కోల్పోయిన ఎల్లంశెట్టి దంపతులు దిక్కు తోచనిస్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న కడియపులంక ఉప సర్పంచ్ పాతంశెట్టి రాంజీ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అలాగే ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ నగదు సాయంతో పాటు, కడియం తాసిల్దార్ ఆదేశాల మేరకు ప్రభుత్వం నుండి తక్షణం సాయంగా అందించే 25 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులను వీఆర్వో జ్యోతి అందించారు. స్థానిక నాయకులు వస్త్రాలు వంట సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో మార్గాని ఏడుకొండలు, బోడపాటి రాజేశ్వరి, కట్టా శివ, పట్టా బాలు, వారా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

2009 బ్యాచ్ ఏపీ, తెలంగాణ ఎస్ఐల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - కడియం : సర్వసాధారణంగా ఒకే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ కలయికలు జరుపుకోవడం సర్వ సాధారణమైన విషయం. ఇందుకు భిన్నంగా ఎక్కడెక్కడో పుట్టి ఎక్కడెక్కడో చదువుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009 బ్యాచ్ ఎస్సైలు 1,140 మంది ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కలుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కాగా ఆదివారం కడియం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వారంతా కలుసుకుని సందడి చేశారు. బేగంపేట సీఐ జి శ్రీనివాస్ కడియం సీఐ అల్లు వెంకటేశ్వరరావు, అలాగే పలువురు సిఐల ఆధ్వర్యంలో జరిగిన ఈ కలయికల్లో వారంతా ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకుంటూ, విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సవాళు ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా బేగంపేట సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, తామంతా గత 15 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా కలుసుకుంటున్నామని మా బ్యాచ్‌లో ఎవరికైన వృత్తి పరంగా గాని, కుటుంబ పరంగా గాని ఎటువంటి ఇబ్బందులు వచ్చినా పరస్పరం సహకరించుకుంటున్నామని తెలిపారు. అలాగే విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు తక్షణ సహాయం అందించడంతో పాటుగా, ఆయా కుటుంబాల బాగోగులు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ఇప్పటివరకు సుమారు రెండున్నర కోట్లరూపాయలు వరకు హెచ్చించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో పోలీసు కుటుంబాల అభ్యున్నతికి మా వంతు సహకారం అందించడానికి నిశ్చయించామని తెలిపారు.

దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - లింగపాలెం : ప్రజలకు సేవలు అందించిన టి.సి.హెచ్. ఆర్.పాలెంకు చెందిన దివంగత పింగళ ఆనందరావు,కటాక్షం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తెలు గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులకు దుప్పట్లో పంపిణీ చేశారు. వృద్ధులకు పండ్లు పంచారు. ఈసందర్భంగా దివంగత ఉపాధ్యాయ దంపతులు చేసిన సేవలను స్థానికులు గుర్తుచేసుకొని వారికి నివాళులు అర్పించారు.

మళ్లీ మొదలైన అక్రమ కలప తరలింపు

- పట్టపగలే యథేచ్ఛగా తోలకాలు

విశాలాంధ్ర - సీతానగరం: మళ్ళీ మొదలైన అక్రమ కలప తరలింపు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు ఏజెన్సీ ప్రాంతమైన గోకవరం రంపచోడవరం మొదలగు గ్రామాల నుండి యదేచ్ఛగా పట్టపగలే వెన్ల ద్వారా కలప అక్రమ రవాణా. గత కొన్ని రోజులుగా కేశవరం, కూనవరం రహదార్ల నుండి రాత్రులు కలప అక్రమ రవాణా జరుగుతుంది. గత సంవత్సరంలో కూడా యదేచ్ఛగా కలప అక్రమ రవాణా జరిగింది దీనిపై తూతూ మంత్రపు చర్యలు తీసుకోవడం వలన కలప అక్రమరవాణా దారులకు వరంగా మారి ఈ సంవత్సరం కూడా మరల కలప అక్రమ రవాణాకు తెరలేపుతూ యదేచ్ఛగా రవాణా సాగిస్తున్నారు. ఇప్పటికే అనేక మార్పులతో వాతావరణం మార్పులు చెందుతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ విధంగా అడవులను అక్రమ కలప రవాణా దారులు యదేచ్ఛగా నరికి వేయడంతో అడవులు అంతరించి ఇంకా అనేక మార్పులతో మానవాళికి పెనుముప్పు పొంచి ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకొని అడవులను కాపాడి మానవాళి పొంచి ఉన్న ముప్పును తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు, ప్రజలు కోరుతున్నారు.

పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : పోలవరం ప్రాజెక్టుకు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కోరుతూ కొవ్వూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆదివారం కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కు వినతిపత్రం అందజేశారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దుల సత్యనారాయణ మాట్లాడుతూ శాసన సభ్యులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారని ఈడిమాండ్‌కు మద్దతుగా కొవ్వూరు పట్టణంలో 200 మందితో సేకరించిన సంతకాల పత్రాన్ని శాసనసభ్యులకు అందజేశామని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో త్యాగానికి నిరాహార దీక్ష భాష గౌరవానికి ప్రతికగా నిలిచిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. తరతరాలకు గుర్తుండిపోయల మహా ప్రాజెక్ట్ పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరు నామకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ద్రిసభ్య కమిటీ సభ్యులు కంత మణి రామకృష్ణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు నాళం శ్రీనివాసరావు మట్టే ప్రసాద్, మద్దుల సోమరాజు, కొల్లేపర శ్రీను, వంకాయల శివరామకృష్ణ, గ్రంధి ప్రవీణ్, కకిరాల వీరభద్రరావు, కొత్త మాసవాసు, గ్రంధి శేషు, కూరపాటి బుజ్జి, మానేపల్లి రమేష్, కంచర్ల ప్రసాద్, కొల్లూరు సుబ్బారావు,, నాగు బండి గంగ రాజు, దేవత ప్రసాద్, పెరుమళ్ళ వీరేశ్వరరావు, కాకి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన సంపద కోసం ప్రతి ఒక్కరికి ఒక గురువు అవసరం

విశాలాంధ్ర - అనపర్తి : జ్ఞానాన్ని సంపాదించడం కోసం ప్రతి ఒక్కరికి ఒక గురువు అవసరమని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బిక్కవోలు మండలం బలభద్రపురంలో ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ లో "ట్రూత్ వివేకామృతం"ఆధ్యాత్మిక సంస్థ వార్షికోత్సవాలు సందర్భంగా వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక గురువు వివేకానంద ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా జరుగుతున్న ఉత్తమోత్తమైన ఉపనిషత్ ఉత్సవ వైదిక వైభవ వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక గురువు వివేకానందని సత్కరించారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని సత్కరించిన ఆధ్యాత్మిక గురువు వివేకానంద. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సనాతన సాంప్రదాయానికి నిలువెత్తు సాక్ష్యంగా తరతరాలుగా ఋషి సంప్రదాయంగా వస్తున్న ఉపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మసూత్రాలు వంటి ఆధ్యాత్మిక గ్రంథాలలోని అమూల్యమైన తత్వజ్ఞాన రహస్యాలను, అందరికీ అందుబాటులోకితీసుకురావడానికి శ్రీ వివేకానంద గురుదేవులు శ్రీకృష్ణ భగవానుడు ఉపదేశించిన భగవద్గీతను సరళమైన పద సంపదతో రచించారని కొనియాడారు.

మండలంలో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - పెరవలి : పెరవలి మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంత రాయం కలుగుతుందని నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ ఎన్. నారాయణ అప్పారావు తెలిపారు. సోమవారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు అర్డి ఎస్ఎస్ పనులలో భాగంగా 24 గంటల విద్యుత్ సరఫరా కోసం 33/11 కేవీ పెరవలి సబ్‌స్టేషన్ పరిధిలోని అజ్జరం, వెంకటరాయపురం గ్రామములకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. వ్యవసాయ విద్యుత్ ఉదయం 04.00 గంటల నుండి 10:00 గంటల వరకు , సాయంత్రం 04.00 గంటల నుండి 06:00 గంటల వరకు కొనసాగుతుంది. కావున గృహ విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు .

నకిలీ ఇసుక వే - బిల్లుల పట్టివేత

- ప్రక్కిలంకలో తెల్లవారుజామున సంయుక్త తనిఖీలు
- రెండు వాహనాలు స్వాధీనం
- మైనింగ్ ఏడీ ఫణి భూషణ్ రెడ్డి

విశాలాంధ్ర - తాళ్లపూడి : జిల్లా గనులు - భూగర్భ శాఖ, జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం సంయుక్తన్గా ప్రక్కిలంకలో నిర్వహిం చిన ఆకస్మిక దాడుల్లో నకిలీ వే బిల్లులతో అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక లారీలు శనివారం రాత్రి పట్టు బడ్డాయని జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి ఆది వారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ తనిఖీల్లో ఇసుకను తరలిస్తున్న ఏపీ39 టిక్యూ 0007, ఏపీ37టీఈ 6979 నంబర్లతో ఉన్న రెండు వాహనాలను గుర్తించి తనిఖీ చేయగా, డ్రైవర్లు చూపిన వే బిల్లులపై ఉన్న క్యూ.ఆర్ కోడ్లను 'విజిలెన్స్ యాప్ ఫర్ సాండ్ బిల్స్' ద్వారా స్కాన్ చేయగా, యాప్‌లోను, ఆంధ్ర ప్రదేశ్ ఇసుక నిర్వహణ వ్యవస్థ పోర్టల్‌లోను ఎటువంటి డిస్పాచ్ వివరాలు లభించలేదనీ గుర్తించామని తెలిపారు. అదేవిధంగా, వే బిల్లులపై ముద్రించిన ఫాంట్ శైలి, డిస్పాచ్ యాప్ ద్వారా జారీ చేసే అసలు వే- బిల్లుల ఫాంట్‌కు భిన్నంగా ఉండటంతో, సంబంధిత వే బిల్లులు నకిలీవిగా నిర్ధారణ చేసినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో సదరు రెండు వాహనాలను స్వాధీనం చేసుకొని, తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు భద్ర పరచుటకు అప్పగించామన్నారు. అలాగే, ప్రక్కిలంక-1 డిసిల్టేషన్ రీచ్‌లో డిసిల్టేషన్ చేసి ఇసుక రవాణాకు ఏజెన్సీగా ఎంపికైన 'ది గణేష్ బోట్స్మెన్ సాండ్ వర్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్' సంస్థ నకిలీ ఇసుక వే బిల్లులు జారీ చేసి నట్లు గుర్తించడంతో, చట్ట ప్రకారం తగిన సెక్షన్ల కింద చర్యలు తీసుకునేందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ అధికారులను కోరారు. తదుపరి చర్యగా, సదరు సొసైటీకి కేటాయించిన శాండ్ సప్లై పాయింట్ లాగిన్ ఐడీని పోర్టల్‌లో బ్లాక్ చేశారు. ఇకపై ఏ ఇసుక రీచ్ ఏజెన్సీలు అయినా నకిలీ వే బిల్లులు జారీ చేసినట్లు తేలితే, సంబంధిత ఏజెన్సీని రద్దు చేయడమే కాకుండా, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి హెచ్చరించారు. ఈ సంయుక్త ఆపరేషన్‌లో జిల్లా గనులు, భూగర్భ శాఖ సర్వేయర్ పట్నాల శ్రీని వాస్, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ

ఎంపీడీవో బేబీ శ్రీలక్ష్మి

విశాలాంధ్ర - గణపవరం: జనవరి ఒకటో తారీకు నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ఎన్టీఆర్ భరోసా పథకం కింద జనవరి నెలకు సంబంధించిన సామాజిక భద్రత పింఛన్లు డిసెంబర్ 31వ తేదీన లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు గణపవరం ఎంపీడీవో ఆర్ బేబీ శ్రీలక్ష్మి అన్నారు. ఆమె మాట్లాడుతూ పింఛను ఒకరోజు ముందే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆమె తెలిపారు. ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వ పింఛనుకు సంబంధించి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 30వ తేదీనే బ్యాంకు నుండి గ్రామ సచివాలయ ఉద్యోగులు సొమ్మును విత్ డ్రా చేసుకోవాలని ఆమె తెలిపారు.

పోలీస్ స్పందన కార్యక్రమ వేదిక మార్పు

విశాలాంధ్ర - భీమవరం టౌన్: జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే పోలీసు స్పందన కార్యక్రమ వేదిక స్వల్ప మార్పులు చేస్తున్నట్లు జిల్లా పోలీసు వర్గాలు తెలిపారు, ఈరోజు జరిగే పోలీస్ స్పందన కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో కాకుండా, భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించనున్నామని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, జిల్లాలో ఎవరైనా పోలీస్ స్పందన కార్యక్రమానికి అర్జీలు ఇవ్వదలుచుకున్న ప్రజలు భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ చేరుకోవాలన్నారు.

ముందుగానే సంక్రాంతి శోభ

- దుమ్ము రేపిన ఎడ్ల పందేలు
- అలరించిన అశ్వ పోటీలు
- జనసంద్రంగా గన్నివారి తోట
- మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - రాజానగరం : సంక్రాంతి శోభ ముందే వచ్చిందా అన్నట్టుగా ప్రతి ఏటా ఈ ప్రాంత రైతులను, గ్రామ పెద్దలను,యువతను ప్రమేయం చేస్తూ ఎడ్ల బండి పోటీలు క్రమంతప్పకుండా నిర్వహిస్తూనే ప్రస్తుత ఏడాది మరో అడుగు ముందుకు వేసి గుర్రం పందెం నిర్వహించడం గర్వకారణమనీ పర్యాటక సంస్కృతి, సినిమాటోగ్రఫీ శాఖ అమాత్యులు కందుల దుర్గేష్ అన్నారు. రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని రంగపేట మండలం వడిశలేరు గ్రామంలో జీఎస్ఎల్ విద్యాసంస్థలు అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో గన్ని సత్యనారాయణ మూర్తి స్మారక 7వ వార్షికోత్సవ రాష్ట్ర స్థాయి ఎడ్ల బళ్ళు పందాలు, గుర్రం(అశ్వం) పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ తొలుత అశ్వం పై విహారం చేస్తూ అందర్నీ ఆశ్చర్య పరిచారు. అలాగే ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా సాంప్రదాయ పోటీలు నిర్వహిస్తున్న ఘనత జీఎస్ఎల్ అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావుకు దక్కుతుందన్నారు.ఒక వైపు జీఎస్ఎల్ వైద్య కళాశాల విద్యార్థులు ఉన్నతికి కృషి చేస్తూ, వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆరోగ్యం అందిస్తూ నిత్యం వైద్య పనిలో నిమగ్నమై ఉంటూనే మరో పక్క గ్రామీణ క్రీడలు పట్ల కనబరుస్తున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగు సంస్కృతి సంప్రదాయాలను గౌరవించడం,పండుగలకు ప్రాధాన్యత కల్పించడం, తెలుగు వారిని సత్కరించడం వంటివి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఉగాది పురస్కారా లు, రాష్ట్రంలో ప్రతి ప్రాంతంలో ఉండే ప్రత్యేకతను దృష్టిలో పెట్టుకొని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గ్రామీణ ప్రాంతం అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ మాట్లాడుతూ సంప్రదాయాలు పెట్టింది పేరుగా తమ ప్రాంతాన్ని ప్రతి ఏటా ఎడ్ల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ యువతకు మన సంస్కృతి విలువలను తెలియజేయడంలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

దీనిలో భాగంగా గుర్రం (అశ్వం) పోటీలను ప్రారంభించారు. మరో అతిథిగా విచ్చేసిన తూర్పు గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ ఆధునికత పేరుతో గ్రామీణ సంప్రదాయాలు కనుమరుగవుతున్న ఈ కాలంలో, ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. గుర్రపు పందాలు, ఎడ్లబండ్ల పోటీలతో గ్రామీణ వాతావరణం సంప్రదాయ వైభవంతో కళకళలాడిందని పేర్కొన్నారు.సీనియర్ విభాగం ఎడ్ల బండి పోటీలు విజేతలు ప్రకటించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.మరో అతిథిగా విచ్చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ పోటీలులైన ఎడ్ల బండి ,గుర్రం పోటీలు వినోదం మాత్రమే కాదనీ, గోదావరి జిల్లాల ఆత్మగౌరవానికి, పల్లె పౌరుషానికి ప్రతీక నిలుస్తాయన్నారు.విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం మరో అతిథిగా వచ్చిన కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

దుమ్ము రేపిన ఎడ్ల పందాలు:

తూర్పు గోదావరి జిల్లా రంగంపేట మండలం వడిశలేరు గ్రామంలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీల్లో జూనియర్ విభాగంలో 56 జతలు,సీనియర్ విభాగంలో 11 జతలు ఎడ్లు పాల్గొని,పోటీలో తమ సత్తాను ప్రదర్శిస్తూ దుమ్ము రేపాయి.

అలరించిన అశ్వ పోటీలు :

తొలిసారిగా ఏర్పాటు చేసిన అశ్వ(గుర్రం) పోటీలు అందర్నీ అలరించాయి.21 అశ్వాలు పోటీలో పాల్గొని తమదైన శైలిలో పరుగులు తీస్తూ నందరిని అలరించాయి.గుర్రంపై అతి వేగంగా స్వారీ చేస్తూ అందర్నీ ఆకట్టుకున్నారు.

జనసంద్రంగా మారిన గన్నివారి తోట :

గన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన 7వ రాష్ట్ర స్థాయి ఎడ్ల బండి పోటీలు తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మరికొంత మంది ఉత్సాహవంతులు చెట్లు ఎక్కి మరి తిలకించారు. నిరాహకులు పెద్ద పెద్ద పెద్ద ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసినా, ప్రత్యక్షంగా కళ్ళారా చూడాలనే ఆరాటం వారిలో తగ్గలేదు. దీంతో జనసంద్రంతో ఆ ప్రాంగణం మారడంతో రంగంపేట పోలీసులు పాల్గొని ఎటువంటి ప్రమాదాలకు తావులేకుండా ప్రజలను అదుపు చేశారు.

విజేతలు వీరే :

7వ రాష్ట్ర స్తాయి సీనియర్ విభాగం ఎడ్ల పోటీల్లో జీ.మేడపాడు గ్రామానికి చెందిన మల్లిరెడ్డి అన్నపూర్ణ కు చెందిన ఏళ్ల ప్రథమ స్థానంలో, గుమ్ములేరు గ్రామానికి చెందిన కోరా శృతి చౌదరి ఎడ్లు ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నాయి. జూనియర్ విభాగంలో

అనకాపల్లి,చౌడవాడు కి చెందిన గెడ్డం అప్పారావు, కంకటపాలెం గ్రామానికి చెందిన కొండేటి పద్మ, అనకాపల్లి కొత్తూరు గ్రామానికి చెందిన మురుకుర్తి సంకరరావు -2 కి చెందిన ఎడ్లు ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు గెలుచుకున్నాయి. గుర్రం పందాల్లో అగ్రహారంనకు చెందిన (జెస్సీ) చేసుల మణికంఠ, యలమంచిలికి చెందిన ఎల్లపు జగదీష్, రామన్నపాలెం గ్రామానికి చెందిన చోడమంచిక విక్రమ్, (శక్తి) సింగపూరు సత్యనారాయణ, అంకుపాలెం గ్రామానికి చెందిన మొదమంథ మురుగన్,సోమలంక పాలెం గ్రామానికి చెందిన యాల్లపు జగదీష్, కోటనందూరు గ్రామానికి చెందిన శివ రాజు బ్రదర్స్ కి చెందిన గుర్రాలు ఒకటి,రెండు,మూడు,నాల్గవ,ఐదవ,ఆరు,ఏడవ స్థానాలు గెలుచుకున్నాయి. దీంతో మొత్తం మీద అటు ఎడ్ల ఇటు గుర్రం పోటీలు అందర్నీ అలరించాయి.

విశాలాంధ్ర గోదావరి కాకినాడ జిల్లా

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : పేదలకు కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని పీసీసీ మెంబర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ధరణాలకోట శ్రీను అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శ్రీను మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన నేషనల్ కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చిందన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన చరిత్ర పార్టీకు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మొయ్యేటి సూర్య ప్రకాష్, మండల అధ్యక్షులు కొప్పన కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎం నారాయణ పాల్గొన్నారు.

గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి కోట నృత్య కళాకారులు

విశాలాంధ్ర -సామర్లకోట : సామర్లకోటకు చెందిన నృత్య కళాకారులకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులోకి స్థానం దక్కింది. హైదరాబాద్ చెందిన భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో కూచిపూడి కళా వైభవం బృంద నాట్యం ఏడు వేలమంది కళాకారులతో ఈ రికార్డు నెలకొల్పారు. ఈ బృందంలో సామర్లకోట చెందిన సుమారు 30మంది కళాకారులు నాట్యాచార్యులు బేత సత్యనారాయణ ఆధ్వర్యంలో సాధన పొంది పాల్గొన్నారు. శనివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర మంత్రి, ప్రముఖుల సమక్షంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు సర్టిఫికెట్స్ ఆర్గనైజర్స్‌కు అందించారు. సామర్లకోట నుండి పాల్గొన్న కళాకారులలో కోడూరి చేరిష్య, నమ్రత, దీప్తి, కీర్తి తదితరులు ఉన్నారు. వీరిని పట్టణ ప్రముఖులు అభినందించారు.

నేడు యధావిధిగా పీజీఆర్ఎస్ : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : ఈ నెల 29న కాకినాడ జిల్లాలో యధావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో డిసెంబర్ 29, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 01 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలేని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను వీవవసెీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితిని 1100కి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

యువత అభివృద్ధి దిశగా సమాజాన్ని నడిపించాలి

పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు

విశాలాంధ్ర - సామర్లకోట : ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి దిశగా సమాజాన్ని నడిపించాలని ఉద్దేశంతో సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలో కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పట్టణంలో సైకిల్ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీహరి రాజు, సీఐ కృష్ణభగవాన్‌లు మాట్లాడుతూ ఈ సైకిల్ యాత్ర ద్వారా యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు, క్రమశిక్షణ, బాధ్యతాయుత జీవనం, తల్లి దండ్రుల సంరక్షణలో సరైన మార్గదర్శకత్వంలో ముందుకు సాగాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఆరోగ్య ంగా ఉంటేనే జీవితంలో ఎన్నో విజయాలు సాధించవచ్చని మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటే సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-కరప : కరప నక్క సూర్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులు తన స్నేహితుడు పూర్వ విద్యార్థి అయిన పెద్దిరెడ్డి రామకృష్ణకు ఇద్దరు కుమార్తెలు కిడ్నీ వ్యాధితో ఒక కుమార్తె మరణించగా, రెండో కుమార్తె కిడ్నీ వ్యాధి బారినపడడంతో ఆపరేషన్ కొరకు పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబానికి మూడు లక్షలు ఆర్థిక సాయాన్ని ఆదివారం అందించారు. రాజకీయాల్లో స్థిరపడిన నాయకులు పురుషోత్తం శ్రీనివాస్, దేవు వెంకటేశ్వర్లు, పెంకె వీరవెంకటసత్యనారాయణ మరో రూ. 56000 కుటుంబానికి ఖర్చులు నిమిత్తం అందించారు. ప్రసన్నకుమార్, అడపా వెంకటేశ్వరరావు, సలాది వెంకటేశ్వరరావు, బందారు గాంధీ, యాళ్ళ శ్రీనివాస్, మద్దూరు శ్రీనివాస్, పలివెల శ్రీధర్, పడాల బాబి, అమలకంటి శివ, తదితరులు పాల్గొన్నారు.

దాతలు సాయం మరువలేనిది

నేత్రదాన ప్రోత్సాహంలో ధూళిపూడి బాబి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు 19వ వార్షికోత్సవం సందర్భంగా సామాజిక కార్యకర్త లయన్ ధూళిపూడి బాబిని జిల్లా మెడికల్ మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ జే నరశింహనాయక్ మరియు డాక్టర్ వి శ్రీవిద్య సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నరశింహ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆసుపత్రి ల్లో కాన్పులు తగ్గి, ముహూర్తం ఆపరేషన్‌లు పెరిగాయని, ఇది మంచి సాంప్రదాయం కాదని, డాక్టర్స్ కూడా ఓపి విషయంలో వచ్చిన పేషెంట్‌కు ఓపికగా, అతనికి ఉన్న పరిస్థితి క్లియర్‌గా వివరించాలని కోరారు. డాక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక కార్నియాలు సేకరిస్తున్న ఐ బ్యాంకు ఇదొక్కటే అన్నారు. ఐ బ్యాంకు ఛైర్మన్ దామెర విజయలక్ష్మి మాట్లాడుతూ ఐ బ్యాంకుకు సహకరిస్తున్న దాతలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. సేకరించిన కార్నియాలను 25 ఆసుపత్రిలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. కార్యదర్శి బాదం బాలకృష్ణ మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా ట్రస్టీలు సహాయ సహకారాలతో ఎటువంటి రిమార్క్ లేకుండా ఈ ఐ బ్యాంకును నిర్వహిస్తున్నామ న్నారు. దాతలు చేస్తున్న సహాయం మరువలేనిదని అన్నారు. ఈ సందర్భంగా ధూళిపూడి బాబి మాట్లాడుతూ నేత్రదానం పై ప్రతీ ఒక్కరూ అవగాహనా పెంచుకోవాలని, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కార్నియల్ అంధత్వంతో ఉన్న అనేక మందికి వెలుగులు నింపడానికి ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

కాకినాడ పోర్టులో భారీ శుభ్రత

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : కాకినాడ పోర్టులోని భారీ స్థాయిలో యాంకరేజ్ పోర్ట్ క్లీనింగ్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. కోకనాడ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఏపీ మారిటైమ్ బోర్డు సహకారంతో ఈ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ శుభ్రత కార్యక్రమం తెల్లవారు జాము నుంచే నిర్వహించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గాదం చంద్రశేఖర్ (మహేష్) మాట్లాడుతూ కాకినాడ పోర్టులో ఎక్కడ చూసినా అపరిశుభ్రత నెలకొని ఉందని అందువలన శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించాలని అన్ని సంఘాల వారితో అనుకోవడం వల్ల ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. పోర్టు పరిశుభ్ర పరిచే కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని మహేష్ అన్నారు. ఈ శుభ్రత కార్యక్రమంలో కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్, స్టీవెడోర్స్ అసోసియేషన్, స్టీమర్ ఏజెంట్లు, షోర్ వర్కర్స్ యూనియన్, హెచ్ఎంఎస్ బార్జ్ వర్కర్స్ యూనియన్, తవ్వింగ్ వర్కర్స్ యూనియన్, తవ్వింగ్ మాస్టర్స్ అసోసియేషన్, స్టీవెడోర్ వర్కర్స్ యూనియన్, లారీ వర్కర్స్ యూనియన్, సర్వేయర్లు, షిప్ చాండ్లర్స్ తదితరులు సమర్థవంతంగా పాల్గొన్నారు. పోర్టు పరిసరాల పరిశుభ్రత, భద్రతను మెరుగు పరచడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. పోర్టు క్లీనింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్న పలు యూనియన్ల నాయకులు తెలిపారు.

కష్టపడిన వారికే పార్టీలో గుర్తింపు : డాక్టర్ చప్పిడి

విశాలాంధ్ర - కాకినాడ : తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు చీడిగ గ్రామంలో ఉన్న సత్యవతి హైట్స్ అపార్ట్మెంట్లో ఇటీవల కాకినాడ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించబడిన కరప మండల అధ్యక్షులు దేవ్ వెంకన్నకి పితాని జయరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉచిత రీతిని సత్కరించడం జరిగింది. మరో విశిష్ట అతిథి మాజీ జెడ్పీటీసి నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీకి వెంకటేశ్వరరావు కుటుంబం గత 30 సంవత్సరాల నుంచి ఎంతగానో కష్టపడుతుందని వారు తండ్రి సర్పంచ్‌గా కూడా పనిచేశారని ఎప్పుడూ పార్టీ కార్యక్రమాలకి విలువ ఇస్తూ కృషి చేస్తూ వస్తున్నారని ఆయనకి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఇవ్వడం హర్షణీయమని తెలియజేశారు. బాబురావు, వాసంశెట్టి శ్రీనివాసరావు, రాజీవ్, బావవరం మాజీ సర్పంచ్ సుందరపల్లి వీరవెంకటసత్యనారాయణ, కోటమ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు సీవీ రామన్ ప్రతిభ పురస్కారం

విశాలాంధ్ర - పెద్దాపురం : గుంటూరులో కెవిఆర్, విజయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సివి రామన్ ప్రతిభా పురస్కారాల బహుమతి ప్రధానోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు భౌతిక రసాయన శాస్త్రాలను ప్రయోగపూర్వకంగా బోధించి విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న పెద్దాపురంకు చెందిన సైన్స్ ఉపాధ్యాయుడు బుద్ధ శ్రీనివాస్‌ను సివి రామన్ ప్రతిభా పురస్కారం పేరుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, ప్రధాన కార్యదర్శి ఆలీన్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, కాకినాడ జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి ప్రసాద్ వర్మ, వివిధ కాలేజీల మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర - జగ్గంపేట : కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు జగ్గంపేట గ్రామంలో టవర్ కాలనీ ఏరియాలో పేకాట రాయుళ్ల మీద దాడి చేసిన జగ్గంపేట పోలీసులు 5 మంది పేకాట రాయుళ్ళ అదుపులోకి తీసుకొని రూ.5600/-లు స్వాధీనం చేసుకున్నారు. అందరి సమాచారం మేరకు ఆదివారం జగ్గంపేట టవర్ కాలనీ ఏరియాలో పేకాట శిబిరం దాడి చేసి ఎస్ఐ రఘునందన్‌రావు పోలీస్ స్టేషన్ సిబ్బందితో దాడి చేశారు. ఎక్కడైనా కోడిపందాలు, గుండాట పేకాటలు, ఎత్తులాట, బొమ్మ బరుసు లాంటి జూద క్రీడలు జరిగితే కాకినాడ జిల్లా పోలీస్ వాట్సాప్ గ్రూప్ నెంబర్ 9494933233, 9440796529 , 9440796508కు గానీ తెలియజేయవలసిందిగా ఎస్ఐ రవీంద్రరావు తెలిపారు.

జ్యోతుల నవీన్, కందుల చిట్టిబాబు, కోర్పు సాయి తేజలను ఘన సత్కారం

విశాలాంధ్ర - గండేపల్లి : కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్‌ను, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన కందుల చిట్టిబాబును, కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శిగా నియమితులైన కోర్పు సాయి తేజను గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో గండేపల్లి మండలం జెడ్ రాగంపేటలో కందుల చిట్టిబాబును, జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో జ్యోతుల నవీన్‌ను, కోర్పు సాయితేజను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గండేపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ సందర్భంగా బొల్లంరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ తమ అభిమాన నేతలు జ్యోతుల నవీన్, కందుల చిట్టిబాబు, కోర్పు సాయితేజలకు అధిష్టానం జిల్లా పార్టీలో సముచితస్థానం కల్పించి జగ్గంపేట నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన పార్టీ అధినేత చంద్రబాబుకు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వీరందరి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్ట పరచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను, 2029 సార్వత్రిక ఎన్నికల్లోను కూటం విజయ దంకా మోగించే విధంగా పనిచేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంపాటి రాజు, చుండ్రు బ్రహ్మారాజు, పోతుల బుల్లి దొర, మాసిన బాబురావు, పైల వెంకన్న, ముంగర సూర్యరావు, వెంపాటి సతీష్, బొండా శ్రీను బాబు, జీవి రమణ, తణుకు పండు, కొమ్ముకూరి శ్రీను, అంబటి సుబ్బారెడ్డి, పసుమర్తి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రతి ఒక్కరూ వారానికి ఒక్క రోజైనా సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బిఎస్ అప్పారావు అన్నారు. ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ కార్యక్రమం ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిట్ ఇండియా కార్యక్రమానికి పిలుపునిచ్చాయని, ఇందులో భాగంగా ప్రతి ఆదివారం సండే ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం మనమందరి జీవన శైలిలో ప్రతిరోజూ ఎక్కువగా మోటార్ సైకిళ్లు, కార్లలో ప్రయాణించడం జరుగుతుందని, ఆధునిక సౌకర్యాలతో జీవనం సాగిస్తున్నప్పటికీ, శారీరక చురుకుదనం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని అన్నారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ప్రస్తుత కాలంలో అత్యంత ముఖ్యమని, అందులో భాగంగా తమ దైనందిన జీవనశైలిలో కొంత సమయం సైక్లింగ్‌ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ప్రతి రోజు విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం తప్పనిసరని, కావున సైక్లింగ్‌ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకోడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమని తెలిపారు.

ఆధ్యాత్మికతతో పాటు సేవాభావం ఎంతో అవసరం

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రతీ ఒక్క వ్యక్తిలో ఆధ్యాత్మిక భావనతో పాటు సేవాబావం కూడా ఎంతో అవసరమని పెద్దాపురం మండలం దివిలి క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరం వ్యవస్థాపకులు, రెవరెండ్ నంగిన సత్యానందం, సీజీఎం వ్యవస్థాపకులు నంగిన శామ్యూల్ సుదీప్ అన్నారు. విశ్రాంతి దిన ఆరాధనల్లో భాగంగా ఆదివారం క్రిస్మస్ వేడుకలను పురష్కరించుకుని రానున్న నూతన సంవత్సర ఎదుర్కోలు వేడుకలు పురస్కరించుకుని మండలంలోని దివిలి, తిరుపతి, గ్రామాల్లోని చర్చిలో విశ్వాసులకు చదలాడ, కాండ్రకోట, పిఠాపురం మండలం విరవ సత్యానందం, సీజీఎం వ్యవస్థాపకులు శామ్యూల్ సుదీప్ చేతుల మీదుగా పేద మహిళలకు వస్త్రదానం చేశారు. ఈ సందర్భంగా సుదీప్ అధ్యక్షతన జరిగిన వస్త్రదాన కార్యక్రమంలో రెవరెండ్ సత్యానందం మాటాడుతూ ప్రతీ విశ్వాసీ క్రీస్తు జననం పట్ల అవగాహన కల్గిన వారైనప్పటి ఏసు ప్రభువు చూపిన ఆజ్ఞలను పాటించి చివరి వరకు తమ జీవతమనే పరుగును కడముట్టించాలన్నారు. బైబిలులోని ప్రతీ అంశంపై పూర్తిగా నెమరు వేసుకుని దైవత్వాన్ని కాపాడుకోవాలంటే సేవాభావం కూడా ప్రాముఖ్యమన్నారు. ఆయా గ్రామాల్లోని చర్చిల్లోని పేద వద్దులకు చీరలను పంపిణీ చేసారు. కార్యక్రమంలో పోలవరపు పైడిరాజు, కందా ప్రసాద్, జేమ్స్, అబ్రహం, ఇస్సాకు, సత్తిబాబు, ఆమదాల వీరబాబు, శివయ్య, గంగారావు సంఘ విశ్వాసులో పాల్గొన్నారు. నేడు చదలాడలో క్రిస్మస్ వేడుక మండలంలోని చదలాడ క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరంలో ఈ నెల 29వ తేదీన క్రిస్మస్ ఆరాధన నిర్వహించనున్నట్లు మందిర నిర్వాహకులు నంగిన శామ్యూల్ సుదీప్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఏటా నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సాయంత్రం ఆరాధన ప్రారంభమౌతోందన్నారు. క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరాల వ్యవస్థాపకుల సత్యానందం,వి.జాన్ (సామర్లకోట) క్రిస్మస్ వర్తమానాన్ని అందిస్తాం న్నారు. ఈ వేడకకు ప్రతి ఒక్కరూ హాజరై దేవుని దీవెనలు పొందాలని సుదీప్ కోరారు.

ఎస్ఎఫ్ఐ కల్చరల్ ఫెస్ట్ విజయవంతం

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించిన కల్చరల్ ఫెస్ట్ విజయవంతంగా జరిగాయని, రెండోవ రోజు కూడా విద్యార్థులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఫెస్ట్‌ను ఎంతో విజయవంతం చేశారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు తెలిపారు. రెండవ రోజు ఫెస్ట్ కి ముఖ్య అధితులుగా వివిధ ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టీవిజి చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని, ఎస్ఎఫ్ఐ నుంచి అధ్యయనం పోరాటం అనే అంశం తనని చాలా స్ఫూర్తి కల్పించిందన్నారు. యుటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి సోనీ మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుంచి ఎస్ఎఫ్ఐ నాయకురాలిగా ఉన్నానని, ఎస్ఎఫ్ఐలో ఉండటం వలన మంచి విలువలను నేర్చుకున్నానని అన్నారు. యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ విద్యార్థి సంఘాలలో ఎన్ని సంఘాలు ఉన్నా విద్యార్థికి సమస్య అంటే వెంటనే పరిష్కరించే సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. డివైఎఫ్ఐ మాజీ నాయకులు రవి కుమార్, మల్లికా, విజయ్ కుమార్‌లు మాట్లాడుతూ ఇటువంటి ఫెస్టుల వల్ల మంచి నాయకత్వ లక్షణాలు వస్తాయని, ఎస్ఎఫ్ఐ సమాజం పట్ల బాధ్యతను, దేశ భక్తిని నేర్పించింద న్నారు. ఈ రెండు రోజుల కల్చరల్ ఫెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను బహుకరించారు. రెండురోజుల కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికి ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఏసు క్రీస్తు బోధనలు నేటి ప్రపంచానికి అవసరమని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు. ధర్మవరం కల్వరీ వెలుగు చర్చ్ ఆఫ్ గాడ్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలో మురళి రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాస్టర్ జాన్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో కేక్ కట్ చేసి దైవజనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురళి రాజు మాట్లాడుతూ మానవాళికి ప్రేమ, దయ, కరుణ పంచిన మహనీయుడని ఏసుక్రీస్తు అన్నారు. కుల, మత, వర్ణ బేధాలు లేకుండా మెలగడమే క్రైస్తవమన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి, జువ్వల దొరబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, బైరా జేసుదాస్, యాళ్ల ఏసు, జువ్వల ముసలయ్య, రాపా అప్పన్న, నానిపల్లి వెంకన్న, మాగాపు నాని, కల్వరీ వెలుగు చర్చ్ ఆఫ్ గాడ్ సభ్యులు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.2.22 లక్షలు విరాళం

భారీ విరాళాన్ని అందజేసిన సర్పంచ్ కుమారుడు

విశాలాంధ్ర-మామిడికుదురు: మగటపల్లిలో పునర్నిర్మించనున్న శ్రీసీతారామాలయానికి అంబాజీపేట మండలం ముక్కామల సర్పంచ్ బందారు వెంకటలక్ష్మి కుమారుడు బందారు శివ కుమార్ రూ.2,22,222 విరాళంగా అందించారు. మగటపల్లి గ్రామానికి చెందిన సూరిశెట్టి బాబి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో ఈ విరాళాన్ని అందించారు. కార్యక్రమంలో బొలిశెట్టి శేఖర్, పిల్లా శ్రీను, బొలిశెట్టి సతీష్, సూరిశెట్టి శ్రీను పాల్గొన్నారు. భారీ విరాళం అందించిన దాత శివకుమార్‌ను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

విశాలాంధ్ర
డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఘనంగా జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - అమలాపురం : పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాను సారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటేద్దు బాబి అధ్యక్షతన అమలాపురం అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అయి తా బత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి అమలాపురం స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసారు. అనంతరం కేకు కటింగ్ చేసి స్వీట్స్ పంచారు. 1885 సంవత్సర డిసెంబర్ 28న బ్రిటిష్ రిటైర్డ్ ఐసిఎస్ అధికారి ఏఓ హ్యూమ్ స్థాపించారు. దేశ స్వాతంత్రం కోసం కాంగ్రెస్ పార్టీని స్థాపించి మహాత్మా గాంధీ నేతృత్వ ంలో 1920లో స్వాతంత్ర పోరాటం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ అహింస మార్గంలో దేశానికి స్వాతంత్రం సాధించింది. యొక్క కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, పిసిసి మాజీ ఉపాధ్యక్షులు ముషిణి రామకృష్ణారావు, జిల్లా బీసీ సెల్ మాజీ అధ్యక్షులు కుడిపూడి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ జోగి అర్జునరావు, సీనియర్ నాయకురాలు మెహబూబా, షకీలా రురల్ అధ్యక్షులు ఏలేశ్వరపు రాధాకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు వస్కా బాబు, సుగ్గు ప్రసాద్, పేరి శర్మ, మొల్లేటి వెంకటేశ్వరరావు, అరిగెల శ్రీరామ్మూర్తి, అయితాబత్తుల కుమార్ సింగ్ మొదలగు వారు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి మంత్రి సుభాష్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-రామచంద్రపురం : రామచంద్రపురం నియోజక వర్గంలో పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉన్నత ఆశయంతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విశేష కృషి చేస్తున్నారు. పేదరికం కారణంగా ఫీజులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న నయనపు మణి శివకుమార్ అనే విద్యార్థికి రూ.10 వేలు చెక్కును ఆర్థిక సహాయంగా అందించడమే కాకుండా ఆ విద్యార్థి చదువుకునే కళాశాల యాజమాన్యానికి ఫోన్ చేసి ఫీజు తగ్గింపు కోసం మాట్లాడిన వైనం పట్ల విద్యార్థి మణి శివకుమార్ మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ సూర్యనారాయణ పురంకు చెందిన మణి శివకుమార్ రామచంద్రపురంలోని ఓ ప్రైవేట్ మెడికల్ కళాశాలలో డిఎంఎల్‌టి కోర్సు చదువుతు న్నాడు. పేదరికం కారణంగా ఫీజులు చెల్లించడం ఇబ్బందిగా ఉందని, తనకు సహాయం చేయాలని కోరుతూ ఆదివారం మంత్రి సుభాష్‌ను కోరగా మంత్రి తక్షణం స్పందించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే బుచ్చిబాబు, ఎంపీ హరీష్ మాధుర్

విశాలాంధ్ర - అమలాపురం : ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కోటి రూపాయల వ్యయంతో కెనరా బ్యాంకు వారి సిఎస్ఆర్ నిధులతో ముమ్మిడి వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ప్రభాకర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ పాల్గొన్నారు. శంకుస్థాపన అనం తరం వారు మాట్లాడుతూ, సీఎస్ఆర్ నిధుల ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో మౌలిక వసతులు మరింత బలోపేతం అవుతున్నాయని, కళాశాల అభివృద్ధితో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల అభివృద్ధి కొరకు ఆనంద గ్రూప్ చైర్మన్ ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజు రూ.25 లక్షల విరాళం ప్రకటించిన విషయం, అలాగే కెఎస్ఆర్ ద్వారా కోటి రూపాయల నిధులు మంజూరవ్వడంలో ఆనంద గ్రూప్ కీలక పాత్ర పోషించిన అంశాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. అదేవిధంగా డిగ్రీ కళాశాల అభివృద్ధికి కెనరా బ్యాంకు జూ= నిధులు వినియోగంలో ఉన్నాయని పేర్కొంటూ, కెనరా బ్యాంకు ఎండీ & సీఈవో కె సత్యనారాయణ రాజు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగర పంచాయతీ ఎనిమిదో వార్డ్ అగ్రహారంలో 32 లక్షలతో సిసి రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగింది.

కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, కెనరా బ్యాంక్ డీజీఎం బిఎస్ అనంత పద్మనాభం రాజురావు, ఏజీఎం ఆర్ గణేష్, చెల్లి అశోక్, గొల్ల కోటి దొరబాబు, తాడి నరసింహారావు, ఏఎంసి చైర్పర్సన్ ఓగురి భాగ్యశ్రీ, కట్ట సత్తిబాబు, అర్థాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణకుమార్, సాగిరాజు సూరిబాబురాజు, దాట్ల పృథ్వీరాజ్, ములపర్తి బాలకృష్ణ, చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి, యాళ్ల ఉదయ్, బొక్కా రుక్మిణి, బద్రి రమాదేవి, గుద్దటి జమ్మి, గోదాసి పుండరీష్, కాకర్లపూడి రాజేష్, వెంట్రు సుధీర్, కాకర్లపూడి బుజ్జి, కదలి నాగు, విళ్ల వీరాస్వామి నాయుడు, నిమ్మకాయల విస్సు, దివి విజయ్, మాదాల బుజ్జి, పిల్లి నాగరాజు, తాడి జానకిరామ్, మిమ్మితి చిరంజీవి, గోదాసి గణేష్ మెండి కమల, బొక్క రుక్మిణి,వాసంశెట్టి అమ్మాజీ, ప్రసన్న, కాకి మాణిక్యం, కాశి లాజర్, కుంచనపల్లి నారాయణ, కర్ర దుర్గాప్రసాద్, నీతి పూడి వంశీ, రెడ్డి శ్రీను, దాసు, దాట్ల బాబు, జనపల్లి సత్యనారాయణ, చౌదరి, పాయసం చిన్ని, గద్దం శ్రీనివాసరావు, డేవిడ్ రాజు, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థుల హాస్టల్‌కి ఫ్యాన్లు బహుకరణ

విశాలాంధ్ర-అమలాపురం : సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహం-మద్దాలవారిపేటకు పదివేల రూపాయలు విలువైన ఫ్యాన్లు అందించిన ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఎస్/16 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ. అమలాపురం మద్దాలవారిపేట నందు గల కళాశాల విద్యార్థుల హాస్టల్‌నకు ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం(S/16) పదివేల రూపాయల విలువ గల పేర్లను బహుకరించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భక్తుల నకులరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న డిసిడిఓ ఎంఎకే భీమారావు పాల్గొని విద్యార్థులకు చదువు పట్ల ప్రేరణ కలిగించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ నాగారపు వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, ఉపాధ్యక్షులు బత్తుల రమేష్ బాబు, నేరేడుమిల్లి సత్యనారాయణ, సాధనాల సత్యనారాయణ, కే కళ్యాణ్ బాబు, గెద్దం ప్రదీప్, పరమట నాని, గూటంసాయి, మాకే సిద్దు, దాసరి బాబురావు, ఈశ్వరి బాయి, రమణ, హాస్టల్ వార్డెన్ బిఎంవి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - మామిడికుదురు : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మామిడికుదురు బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పతాకాన్ని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు అప్పన శ్రీరామ కృష్ణ ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది అతిరథ మహారథులను దేశానికి అందిం చిం దన్నారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు నీతిపూడి బాలసత్యనారాయణ, మండల వైఎస్ ప్రెసిడెంట్ బత్తుల సురేష్ బాబు, పార్టీ నాయకులు అడబాల రాము, వాసరాశి దుర్గారావు, వాసరాశి దొరబాబు పాల్గొన్నారు.

త్యాగం, పోరాటాలే కాంగ్రెస్ పార్టీ పునాది

విశాలాంధ్ర-చింతలపూడి : పట్టణంలో మహిళల సమానత్వం, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నూట నలభైవ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చింతలపూడి నియోజకవర్గ పరిశీల కులు ఉన్నమట్ల ఎలిజ పార్టీ జెండాను ఆవిష్కరించారు. త్యాగం, సేవ, ప్రజాస్వామ్య విలువలే కాంగ్రెస్ పార్టీకి అసలైన బలం అని అన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తే, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

మద్యం ధరలకు రెక్కలు- మద్యం ప్రియులు గగ్గోలు

మద్యం సిండికేట్‌లదే పెత్తనం

విశాలాంధ్ర - కాట్రేనికోన : మద్యం ధరలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయం చేయలేదు. కొత్త ధరలను ఎక్సైజ్ అధికారులూ ప్రకటించలేదు. కానీ కాట్రేనికోన మద్యం షాపుల సిండికేట్లు మద్యం ధరలను తమకు తామే పెంచేసుకున్నారు. శనివారం నుండి కాట్రేనికోన మండలంలో ఉన్న ఆరు ప్రభుత్వ మద్యం షాపులలో అనధికారికంగా బాటిల్ కు అదనంగా పది రూపాయలు చొప్పున పెంచేశారు. 130 రూపాయలు ఉండే మధ్యరకం బ్రాందీ బాటిల్ పై పది రూపాయలు పెంచి 140 రూపాయలు, 190 ఎంఎల్ ఎంసీ బ్రాందీ బాటిల్ పై పది రూపాయలు పెంచి 200 రూపాయలు, 200 రూపాయలు ఉండే ఎంహెచ్ బ్రాందీ బాటిల్ పై పది రూపాయలు పెంచి అమ్ముతున్నారు. అలాగే 190 ఎమ్ఎల్ రాయల్ స్టాగ్, రాయల్ గ్రీన్ తదితర రకాల పైన పది రూపాయలు చెప్పున అదనంగా వసూళ్లు చేస్తున్నారు. ప్రభుత్వం పేదలకు తక్కువ ధరకు ఇవ్వాలని ఉద్దేశంతో రూ.99 చీప్ మద్యం సీసా ధరను కూడా వదలకుండా రూ.110లకు పెంచేశారు. ఎమ్మార్పీ కంటే ఈ మద్యం అధిక ధరలు ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలో ఇష్టారాజ్యంగా అమ్మేస్తున్నారు. దీంతో ప్రభుత్వ ప్రతిష్ట మంట గలుస్తోంది. ఆకస్మాత్తుగా సిండికేట్లు ధరలు పెంచేయడంతో మద్యం ప్రియులు గగ్గోలు పెడుతున్నారు. ఎప్పుడు మద్యం సిసా ధర పెరిగింది. ఎందుకు పెరిగింది ఎవరు పెంచారు అంటూ మద్యం ప్రియులు, షాపు సేల్స్ మాన్‌ల మధ్య వాగ్వివాదాలతో షాపుల వద్ద గొడవలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో షాపుల్లో సేల్స్ మెన్‌లు సమాధానం చెప్పలేక తలలు పట్టుకుంటున్నారు. గత రెండు రోజుల నుంచి షాపులు వద్ద బహిరంగంగా మద్యంను అధిక ధరలకు అమ్ముతున్నా ఎక్సైజ్ అధికారులు చోద్యం చూస్తున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ఎమ్మార్పీ ధరలకే మద్యం సేసాలను విక్రయించవలసి ఉన్నా వాణిజ్య పన్నుల శాఖ అధికారులూ పట్టించుకోవడం లేదు. ఇకనైనా ఎమ్మార్పీ కన్నా అధిక ధరలు అమ్ముతున్న మద్యం షాపులపై చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు జిల్లా అధికారులను కోరుతున్నారు. ఈ అక్రమ ధరల అమ్మకాలపై ముమ్మిడివరం ఎక్సైజ్ ఎస్సై ముకురాంను వివరణ కోరగా తన దృష్టికి రాలేదని, అధిక ధరల అమ్మే మద్యం షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నడింపల్లి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - ఐ పోలవరం : తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర నాయకులు, ఐలాండ్ కింగ్, పేదల పెన్నిధి దివంగత నేత నడింపల్లి శ్రీనివాసరాజు 16వ వర్ధంతి కార్యక్రమం మురమళ్ళ గ్రామంలో, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల మధ్య, కుటుంబ సమక్షంలో ఘనంగా జరిగాయి. ఆదివారం నడింపల్లి శ్రీనివాసరాజు 16వ వర్ధంతి సందర్భంగా మురమళ్ళ గ్రామంలో నడింపల్లి విగ్రహనికి ముందుగా కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ముమ్మిడివరం నియోజవర్గంలో, నడింపల్లి శ్రీనివాసరాజు సేవలు పేదల గుండెల్లో చిరస్మరణీయంగా నిలు స్తాయని తెలిపారు. అనంతరం నడింపల్లి సేవలు మననం చేసుకుంటూ, పేదలుకోసం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన, కాకినాడకు చెందిన శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు పేదలకు ఉచితంగా మెగా కంటి వైద్య శిబిరాన్ని మురమళ్ళ-భైర్రాజు పౌండేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తూ దివంగత నడింపల్లి శ్రీనివాసరాజు పేదల అభ్యున్నతికోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు అనేకంచేశారని, పేద ప్రజలకు ఉచితంగా కంటివైద్యం అందించడం గొప్ప మానవీయ కార్యక్రమాన్ని అన్నారు. నడింపల్లి వర్ధంతి పురస్కరించకుని, నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కిమ్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ సత్యనారాయణరాజు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుర్తులు సాయిశ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, కూటమి సీనియర్ నాయకులు, కూటమి కార్యకర్తలు, నడింపల్లి అభిమానులు, గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సంస్కృతిని పరిరక్షించుకోవాలి

విశాలాంధ్ర-రాజోలు : ప్రతి ఒక్కరూ దేశ భక్తిని కలిగి ఉండి మన సంస్కృతిని పరిరక్షించుకోవాలని శృంగవృక్షం పీఠాధిపతులు శ్రీ సాయి దత్త నాగానంద సరస్వతి స్వామిజీ అన్నారు. ఆదివారం మండలంలోని సోంపల్లి గ్రామంలో జరిగిన హిందూ సమ్మేళనములో నాగానంద స్వామి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామిజీ ప్రసంగిస్తూ ప్రాచీన సనాతన ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత, కర్తవ్యం అని అన్నారు. మరియొక విశిష్ట అతిథి బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి దత్తాత్రేయ ఘనాపాఠి మాట్లాడుతూ దేహానికి ఆత్మ ఎలాంటిదో, దేశానికి ధర్మం సైతం అలాంటిదే నని అన్నారు. ఈకార్యక్రమంలో బొలిశెట్టి గంగాధరవెంకట నాగేశ్వరరావు, కె లోవ రెడ్డి, డాక్టర్ గేదెల రమేష్, డా కడలి సత్య నారాయణ, దార్ల పెదబాబు, గెల్లి సూర్యనారాయణ, కాసు శ్రీనివాస్, అక్కిరెడ్డి సుబ్రమణ్యం, రాజా నాగ రత్నకుమార్, డాక్టర్ నరసింహ రాజు, అచ్యుత శివరామదాసు, కట్టా శ్రీవాస రావు, నక్కా రామారావు, సత్తి రాజుస్వామి, విప్పర్తి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ సూర్యబలిజ సంఘం వెబ్‌సైట్ ప్రారంభం

విశాలాంధ్ర - ఐ పోలవరం : సూర్య బలిజ కులస్తుల కులగణనపై ఈనెల 30వ తేదీన మంగళవారం సామర్ల కోటలో, రాష్ట్రీయ సూర్య బలిజ సంఘం నేతృత్వంలో ప్రత్యేక వెబ్సైట్ ప్రారంభం కానున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లకు ఉభయ రాష్ట్రాల్లో ఉన్న సూర్య బలిజ కులస్తుల గణాంక వివరాలను తెలియజేసేందుకు ఈవెబ్‌సైట్ ప్రారం భించనున్నారు. డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు రాష్ట్రీయ సూర్య బలిజ సంఘం డాట్ కామ్ పేరిట వెబ్సైట్ ప్రారంభమవుతుంది. ఈనెల 30వ తేదీన మంగళవారం సామర్లకోటలో లీడర్ తోట, గణపతినగర్, పెద్దాపురం రోడ్డులో గల శ్రీదేవి ప్రశాంతి నిలయంలో ఈ కార్యక్రమాన్ని చేపడతారు. రాష్ట్రీయ సూర్య బలిజి సంఘం అధ్యక్షులు పితామహుడు గూడూరు వెంకట మోహన్‌రావు వెబ్‌సైట్‌ను ప్రారంభించగా, జ్యోతి ప్రజ్వలన సూర్య బలిజ సంఘం ప్రతినిధి మన్నూరి శ్రీనివాసు సుధాకర్ చేస్తారు. వెబ్సైట్ లాంచింగ్‌ను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సూర్య బలిజి సంఘం అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది ఏలూరి సుబ్రమణ్యం శ్రీకారం చుడతారు. వెబ్సైట్లో ఫస్ట్ రిజిస్ట్రేషన్‌ను ఆముదాల వలసకు చెందిన నెల్లూరు సూర్యప్రసాదరావు చేస్తారు. ఈ కార్యక్రమానికి ఉభయ రాష్ట్రాలకు చెందిన సూర్య బలిజ కులస్తులతో పాటు ఉభయగోదావరి జిల్లాలతో పాటు సూర్య బలిజ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా సూర్య బలిజ సంఘం ప్రతినిధి ప్రముఖ న్యాయవాది అల్లు భాస్కరరావు పిలుపునిచ్చారు.

ఘనంగా కాపా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నూజివీడు : టీడీపీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కాపా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలం లోని వెంకటాద్రిపురం, రావిచెర్ల, నూజివీడు పట్టణంలోని ఎన్టీఆర్ భవన్లో కాపా అభిమానులు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాపా జన్మదిన సందర్భంగా నూజివీడు మండలం తుక్కులూరు లోని జేబీఎస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. నూజివీడు మండల టీడీపీ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు నూతక్కి వేణు, అక్కినేని చందు, జగ్గవరపు వెంకటరెడ్డి, ముసునూరు రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనం మచిలీపట్నం నందు అసెంబ్లీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ రాట్నం ఉన్న పార్టీ పతాకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ బ్రిటిష్ వారి కబంధ హస్తాల నుండి భారతదేశాన్ని రక్షించడం కోసం స్వేచ్ఛా వాయువుల కోసం నడుం బిగించి ప్రాణ త్యాగాలకు సిద్ధపడిన చరిత్ర ఈ దేశంలో కాంగ్రెస్ కు మాత్రమే ఉందని అన్నారు స్వాతంత్రమే లక్ష్యంగా సత్యం అహింస ఆయుధంగా కాంగ్రెస్ పార్టీ సాగించిన పోరు భారత దేశంలోనే కాక ప్రపంచ దేశాలలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయం అని అన్నారు. అంత ఘన చరిత్ర ఉన్న త్యాగధనుల కాంగ్రెస్ పార్టీని నేటి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నోటికి వచ్చినట్లు గాంధీ ని నెహ్రూ ని గాంధీ కుటుంబాన్ని మాట్లాడడం పిరికి పందల చర్య అని అన్నారు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అమలు చేస్తే నేటి మోడీ ప్రభుత్వం ఆ పథకానికి మంగళం పాడి నిధులను కోసి నిధులు లేని కొత్త పథకాన్ని తేవటం సాక్షాత్తు జాతిపితను అవమానించడమే అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్, పిసిసి డెలిగేట్ కోకా ఫణి భూషణ్, నల్లబోలు కుమారి, చిలుకోటి ప్రసాద్, షేక్ అయ్యుబ్, సామ్యూల్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం : నాగిడి ధ్వజం

విశాలాంధ్ర-కాట్రేనికోన : విద్యుత్ శాఖ అధికారులు ప్రోటో కాల్ పాటించకుండా ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తూ ప్రజా ప్రతినిధులను అవమానిస్తున్నారని రాష్ట్ర మత్స్యకార కార్పొ రేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. పల్లం కుర్రులో శనివారం 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారం భోత్సవ సభలో నాగిడి కలుగజేసుకుని ముందుగానే స్థానిక సర్పంచ్ చేత కొబ్బరికాయ కొట్టించి శాలువా కప్పి ఎందుకు ప్రారంభించారని అమలాపురం విద్యుత్ ఇఇ ప్రశ్నించారు. ముందుగా ట్రయిల్ వేసామని ఈ ఈ చెబుతుండగా, ప్రారం భించినట్లు సోషల్ మీడియాలో వచ్చిందని అధికారులకు నిర్లక్ష్యం తగదంటూ నాగిడి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రారం భోత్సవ కార్యక్రమానికి ఎంపీ హరీష్ రానన్నారని, ఇటువంటి చర్యలు ప్రజా ప్రతినిధులను అవమానించడమేనని ఆయన అన్నారు. స్థానిక సర్పంచ్ నాతి అలివేణి వివరణ ఇస్తుండగా నేను మిమ్మలను అడగలేదు. కేవలం విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తున్నానని నాగిడి అన్నారు. నాయకులు నచ్చ చెప్పడంతో వివాదం సద్దుమనిగి ప్రారంభ సభ కొనసాగింది. ఈ సంఘటన పట్ల సభికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

నాటితరం నాయకుల బాట ఆచరణీయం

విశాలాంధ్ర - నూజివీడు : నాటి తరం నాయకులు చూపిన ఆదర్శవంతమైన బాటలో నేటితరం నాయకులు సమాజ సంక్షేమ కోసం పాటుపడాలని పలువురు నాయకులు సూచిం చారు. నూజివీడు నియోజకవర్గ రైతు నాయకులు చలసాని గోపాల్ కృష్ణమూర్తి 20వ వర్ధంతి వేడుకలు నూజివీడు మం డలం వెంకటాద్రిపురంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గోపాలకృష్ణమూర్తి విగ్రహానికి తెలుగుదేశం నాయకులు కాపు శ్రీనివాసరావు, నూతక్కి వేణుగోపాలరావు తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ గోపాలకృష్ణమూర్తి వంటి నాయకులు చూపిన బాటలో నేటితరం నాయకులు ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు. ప్రజలు సమ స్యలు ఉన్నారంటే నేనున్నానంటూ ప్రజల కోసం పాటుపడిన వ్యక్తి గోపాలకృష్ణమూర్తి అని కొనియాడారు. మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు ముసునూరు రాజబాబు, తెలుగుదేశం నాయకులు అన్నేనాని, జగ్గవరపు వెంకటరెడ్డి, కొనకల నరసింహారావు, పోతిరెడ్డిపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు అక్కినేని బెనర్జీ,తదితరులు పాల్గొన్నారు.

బైక్‌పై మా ఫోటోలు ఉంటేనే దాడి చేస్తారా..?

- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి

విశాలాంధ్ర-దెందులూరు: బైక్‌పై మా ఫోటోలు ఉంటేనే దాడి చేస్తారా..! ప్రజాస్వా మ్యంలో ఉన్నామా అనే అనుమానం కలుగు తోందని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొట్టార బ్బాయి చౌదరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెదపాడు మండలం ఏపూరు గ్రామ సర్పంచ్ రామకృష్ణ పై నా ఫోటో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఫోటో పెట్టుకున్నందుకు తెలుగుదేశం నేతలు చేసిన పాసవిక దాడిని ఖండించారు. దాడులు దౌర్జన్యాలు అక్రమ కేసులు పెట్టడం వేధించడం మంచి సంప్రదా యం కాదన్నారు. ప్రజలతో ఎన్నుకున్న గ్రామ సర్పంచ్కి పట్టపగలు గ్రామ ంలో రక్షణ లేకపోతే చంద్రబాబు ప్రభుత్వం ఇంకా ఎవరికి రక్షణ కల్పిస్తుందని ప్రశ్నిం చారు. ఈ తరహా దాడులు దౌర్జన్యాలు రాజకీ యాల్లో తానిప్పుడు ఎక్కడ చూడలేదన్నారు. దెందు లూరు నియోజకవర్గం లో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు చంద్రబాబు ప్రభుత్వ ఏర్పడిన తర్వాత కొత్తసాంప్రదాయాన్ని తీసు కువచ్చి వైసీపీ నాయకులు కార్యకర్తలు సాను భూతిపరులు అభిమానులను వేధిస్తున్నార న్నారు. ఫోన్‌లో బాధిత సర్పంచ్ రామకృష్ణని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకుని అబ్బయ్య చౌదరి ధైర్యం చెప్పారు. మీ కుటుం బానికి అండగా తాను వైఎస్ఆర్సిపి తోపాటు పార్టీ లీగల్సెల్ ఉంటామని భరోసా కల్పిం చారు. వైసీపీ పార్టీ లీగల సెల్‌తో మాట్లాడి సర్పంచ్ రామకృష్ణ కేసును దగ్గరుండి పర్య వేక్షించాలని అబ్బయ్య చౌదరి ఆదేశించారు.

మామిడికుదురులో హిందూ సమ్మేళనం

విశాలాంధ్ర-మామిడికుదురు : పురాతన సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమైన భారత దేశంలోని హైందవం వైపు ప్రపంచం చూస్తోందని వాసవీ మహా పీఠాధీశ్వరులు పరమ పూజ్య శ్రీధర్ స్వామీజీ ఉద్ఘాటించారు. మామిడికుదురు శివాల యం ప్రాంగణంలో ఆదివారం హిందూ సమ్మేళ నం జరిగింది. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి వందేళ్లు అయిన సందర్భంగా ఈ సమ్మేళనం ఏర్పాటు చేశారు. పచ్చని కోనసీమ అద్భుతమైన ప్రదేశమని ఆయన పేర్కొన్నారు. అద్భుతమైన సంప్రదాయాలకు పుట్టినిల్లు మనదేశం అన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దెబ్బ తినడం వల్ల ఆచార, వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలు మంట గలిచిపోతున్నాయని, వాటి విలువ క్రమీపీ తెలుసుకుంటున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరిలో మార్పు వస్తోందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి, భరత నాట్యంతో పాటు ఇతర ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సమ్మళనంలో స్వామీజీ ఆలే నరేంద్ర, ఎంఈఓ మోకా వెంకన్నబాబు, కమిటీ అధ్యక్షులు కనుమూరి వెంకటపతిరాజు, ఉపాధ్యక్షులు కారుపర్తి కోటేశ్వరరావు, జాలెం సుబ్బారావు, కార్యదర్శి రుద్రా శ్రీనివాస్, నయినాల కన్నా, నిర్వహణ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.